ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్‌ను నమ్మితే భూములు ఖతమే

- పథకాలు పోతయ్.. చీకటి రోజులు వస్తయ్
- ధరలు పడిపోతయ్.. కబ్జాలు పెరుగుతయ్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతాంగం
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక
- రైతుబిడ్డ కేసీఆర్‌కు అండగా ఉంటామని స్పష్టీకరణ

మళ్లీ కబ్జాదారులు రాజ్యమేలుతరు

ధరణి తీసేస్తే భూములకు భద్రత ఎక్కడిది. మళ్లీ పాత రోజులే . పటేల్ పట్వారీ వ్యవస్థలోకి వెళ్లాల్సిందే. కబ్జాదారులు రాజ్యమేలుతరు. అధికారులు డబ్బులకు ఆశపడి ఒకరి భూమిని మరొకరికి చేసే వారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రికార్డులను తారుమారు చేసే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. పది నిమిషాల్లో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దళారీలతో పని లేకుండా స్వయంగా మనమే పనిచేసుకోవచ్చు. ధరణితో భూ సమస్యలు తగ్గినై, పంచాయతీలు, కొట్లాటలు పోయినయ్. రైతు బంధు రావడంతో భూముల ధరలు పెరిగినయి. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుడే. భూముల ధరలు తగ్గి, రైతు ఆత్మహత్యలు పెరుగుతాయి.

- ఆకుల ఎల్లయ్య, రైతు, లింగంపేట(చందుర్తి)

కౌలుదారు కాలమ్‌తో మళ్లీ వలసలే

ఇప్పుడున్న ధరణి వల్ల భూముల సమస్యలన్నీ పరిష్కారమవుతున్నయి. తహసీల్ కార్యాలయంలోనే భూముల రిజిస్ట్రేషన్లు చేస్తున్నరు. పట్వారీల వ్యవస్థ లేదు. దళారీల ప్రమేయం లేకుండానే చకాచకా పనులైయిస్తున్నయి. ఎవ్వరం జేసుకునే రైతులకు టైమంటూ ఎక్కువుండది. అలాంటి రైతు భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ జేసుకొనేందుకు గతంల తిరిగితిరిగి బేజారయ్యారు. డబ్బులు కూడ బాగా ఖర్చు పెట్టుకుని దిచాలా తీశారు. దీని వల్ల భూములు కొనేవాళ్లు, అమ్మేవాళ్లు వెనక్కితగ్గినై. భూముల ధరలు పడిపోయినయి. వ్యవసాయం కుంటిపడి రైతులు భవన నిర్మాణ పనులలో కూలీకి పోయిన్రు. యువకులంతా దుబాయి, మస్కట్‌లకు వలసపోయిన్రు. ధరణి వచ్చిన నుంచి భూముల ధరలు పెరిగి రైతుకు దీమావచ్చింది. కొనడం, అమ్మకాలు జోరందుకున్నయి. ఈ రోజు వలసపోయిన యువకులంతా తిరిగొచ్చి చివ్వరం జేసుకుంటున్నరు. సీఎం కేసీఆర్ పెట్టిన ధరణి రైతులకు మంచిగున్నది. రైతుబంధుతో లాగోడి సమస్య తీరింది. కౌలుదారు కాలమ్ వచ్చిందంటే మళ్లీ ఎవ్వరం మొదటికే వస్తుంది. సాగు వస్తీర్లం తగ్గుతుంది. భూముల ధరలు పాతాళంలోకి పడిపోతయి. అయిదు దశాబ్దాల బాధలు తీరి ఇప్పుడిప్పుడే వ్యవసాయం మెరుగుపడి రైతులు కోలుకొంటున్నరు. మళ్లీ ఆ రోజులు రాకువద్దని అందరం ముక్త కంఠంతో కోరుకుంటున్నం. సీఎం కేసీఆర్ సారు రైతుబిడ్డ కాబట్టే రైతుల బాధలు తెలిసి అన్ని అమలు చేస్తున్నడు. అలాంటి పద్ధతులు తెస్తానన్న పార్టీలకు ఈ ఎలక్షన్లలో గట్టిగా బుద్ధి చెబుతం.

- నేవూరి నర్సింహారెడ్డి, ఎల్లారెడ్డిపేట (రాజన్న సిరిసిల్ల)

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రాష్ట్రంలో చివరిసారి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల అనుచితంగా ప్రవర్తించింది. కరెంట్, నీళ్లు లేక రైతులు తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోయారు. అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. కరెంట్ కోసం ఆందోళనకు దిగిన రైతులపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుచితంగా ప్రవర్తించి గుర్రాలతో తొక్కించి చంపిన సందర్భాలను సైతం అన్నదాతలు గుర్తు చేసుకుంటున్నారు. రాత్రి మూడు గంటలు, పొద్దంతా నాలుగు గంటల కరెంట్ ఇచ్చి రైతుల ఉసురు పోసుకుని పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మార్పు కనిపించడం లేదు. ఇప్పటికీ అదే తీరుతో రైతులపై విరుచుకుపడుతోంది. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ సీఎం కేసీఆర్ దుబారాకు పాల్పడుతున్నారని, కేవలం మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద దుమారాన్నే లేపాయి. ఈ విషయాన్ని రైతులు మర్చిపోకముందే తను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ 10హెచ్‌పీ మోటర్లు పెడితే మూడెకరాలు మూడు గంటల్లో పారుతుందని చెప్పడంతో రైతులకు పుండు మీద కారం చల్లినట్లయ్యింది. అంతే కాకుండా, రైతుల భూములకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కొత్త రెవెన్యూ పట్టాన్ని తెచ్చి పట్వారీ వ్యవస్థను తొలగించారు. అధికారుల చేతిలో ఉన్న భూములనే రైతుల చేతిలో పెడుతూ ధరణి పేరుతో ఒక పటిష్టమైన వ్యవస్థను తెచ్చారు. దీని పైనా కాంగ్రెస్ నాయకులు విచక్షణారహితంగా మాట్లాడుతున్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని చెప్పడం రైతుల్లో కలకలం సృష్టిస్తోంది..

పదేళ్లలో అనూహ్య మార్పు

ఎండుగులా మారిన వ్యవసాయాన్ని పండుగలా తీర్చిదిద్దిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఈ రంగంలో అనేక సంస్కరణలు తెచ్చింది. అన్ని విషయాలను పక్కన పెట్టి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత రంగంగా గుర్తించి చేయూతనిచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం వంటి విప్లవాత్మక ప్రాజెక్టు నిర్మాణంతో సాగు నీటి వ్యవస్థను పటిష్ట పర్చింది. ఒకప్పుడు రైతుల ఆత్మహత్యకు పురికొల్పిన అంశాలను పరిశీలించి ఆ వ్యవస్థల నాడిపై దెబ్బకొడుతూ రైతుబంధు పేరుతో వ్యవసాయానికి పెట్టుబడి సహాయాన్ని అందించింది. రైతులు అప్పుల పాలు కాకుండా రక్షణ కల్పించింది. భూగర్భ జలాలను వృద్ధి చేసే లక్ష్యంతో మిషన్ కాకతీయ కింద చెరువులు, కుంటలను పునరుద్ధరించింది. పుష్కలమైన నీళ్లు, నాణ్యమైన కరెంట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒకప్పుడు ఎకరం, రెండెకరాలు సాగు చేసిన రైతులు ఇప్పుడు ఉన్న భూమి మొత్తాన్ని సాగులోకి తెచ్చుకుని బంగారు పంటలు పండిస్తున్నారు. ఈ సంస్కరణలతో వ్యవసాయం గాడిలో పడడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారింది. ఒకప్పుడు అప్పుల కోసం చేయిచాపిన రైతులు ఇప్పుడు ఇతరులకు అప్పులు ఇచ్చి ఆదుకునే స్థితికి వచ్చారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల కనబరుస్తున్న ప్రాధాన్యతను జీర్ణించుకోలేక పోతున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వీటిని రైతులకు దూరం చేయాలనే కుట్ర కోణంలో ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తోంది.

చేజారితే జరిగేది ఇదే..

పదేళ్లలో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల కారణంగా రైతులు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు. రైతులు బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా ఉన్నారని విషయాన్ని గ్రహించిన ఆ పార్టీ రైతులపై విపక్షణ రహితంగా విషాన్ని చిమ్ముతోంది. ఒకవేళ తప్పిదారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇప్పుడు రైతులు ప్రయోజనం పొందుతున్న వ్యవస్థలన్నీ కుప్పకూలే ప్రమాదం పొంచి ఉన్నది. ఒకప్పుడు నీళ్లు, కరెంట్ లేక రైతుల భూములకు ధరలు ఉండేవి కావు. ఇప్పుడు ఈ సదుపాయాలు కల్పించిన తర్వాత గత మూడు నాలుగేళ్లలో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రధాన రహదారుల వెంట ఉన్న భూములకు ఎకరాకు రూ.కోటి నుంచి రూ.3 కోట్లకు పైగా పలుకుతోంది. ఏ మారుమూల ప్రాంతమైనా ఎకరాకు రూ.50 లక్షలకు తక్కువ ధరలు లేవు. ఇప్పుడు తప్పిదారిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్లీ మునుపటి పరిస్థితులు పునరావృతం కాకతప్పదనే చర్చ జరుగుతోంది. అంతే కాకుండా, ధరణి వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఇప్పటి వరకు రైతుల చేతిలో ఉన్న భూములు తిరిగి అధికారుల చేతికి వెళ్లిపోతాయి. రైతుబంధుకు ధరణి వ్యవస్థ ఇప్పటి వరకు సమాచార కేంద్రంగా ఉంది. దీనిని తొలగిస్తే ప్రతి ఆరు నెలలకు ఒకసారి హామీణీలో, లేదా మరేదైనా సర్టిఫికెట్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతే కాకుండా, ఈ వ్యవస్థను రద్దు చేసి గతంలో ఉన్న రకరకాల కాలమ్స్‌ను జోడిస్తే ఇప్పటి వరకు రైతులకు ఉన్న హక్కులు వికేంద్రీకరించబడి సంబంధం లేని వ్యక్తులకు హక్కులు సంక్రమించే ప్రమాదం పొంచి ఉంది. అటు నీళ్లు, కరెంట్, ఇటు ధరణి తొలగింపు వల్ల కలిగే అనర్థాలు వెరచి భూముల ధరలు పదేళ్ల ముందు ఉన్న వాటి కంటే మరీ అధ్వానంగా పడిపోక తప్పని పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తద్వారా పదేండ్లు కష్టపడి నిర్మించుకున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా కుప్పకూలక తప్పదని, మునుపటిలాగే గ్రామీణ ప్రాంత యువత వలసలు వెళ్లే పరిస్థితులు వస్తాయనే భయపడుతున్నారు.

మళ్ల రైతు ఆత్మహత్యలు మొదలవుతయి

ధరణి ఎత్తేసి, కౌలుదారు కాలమ్ వచ్చి, రైతుబంధుపై నీలినీడల కమ్మితే రాష్ట్రంలో భూముల ధరలు పడిపోతయి. ఇపుడు రెండు, మూడు ఎకరాల రైతుకు కూడా భూముల ధరలు ఎంతో భరోసాను, ధీమాను ఇస్తున్నాయి. దీంతో రైతు ఆత్మహత్యలు నిలిచిపోయినయి. ఇపుడు ధరలు పతనమైతే తిరిగి ఆత్మహత్యలు మొదలవుతయి. ధరణి తీసేస్తే దళారుల రాజ్యమే వస్తది. మాకు ముస్తాబాద్ మండలం గూడెంలో మా తాతాల కాలం నాటి మూడెకరాల పొలం ఉండేది. మా నాయన నా పేరు మీద ఎకరంన్నర పొలం చేసిండు. ఎలాంటి పైరవీకారులను కలువకుండా ఆఫీసుల చుట్టూ తిరగకుండా పని పూర్తయింది. నా పేరు మీద ఇంటికే డిజిటల్ పాస్‌బుక్ వచ్చింది. మాకు ఇబ్బంది లేకుండా పని జరిపిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. కాంగ్రెస్ వస్తే ధరణిని తీసేస్తమంటున్నరు. గతంలో రెవెన్యూ వ్యవస్థతో రికార్డుల్లో చాలా అవకతవకలు జరిగేయి. ఎంతో మంది రైతులు బాధలు పడ్డరు. వాటిని సరిదేసుకోవడానికి ఎమ్మార్వో కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేసినా సరికాకపోయేవి. రోజులు తరబడి పట్వారీలను కలువడానికే సరిపోయేది. పని అంతా ఖరాబు అయ్యేది. ఇప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంది. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రైతులకు మేలు జరుగుతుంది.

- పరకాల లింగంగౌడ్, రైతు, లింగన్నపేట (గంభీరావుపేట)

రైతుల మీద కాంగ్రెస్ పగబట్టినట్టుంది

రాష్ట్రంలో రైతుల మీద కాంగ్రెస్ పగబట్టినట్టు కనిపిస్తుంది. ఆ పార్టీ నాయకులు మూడు గంటల కరెంటే ఇస్తామంటున్నరు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్నరు. ధరణి ఎత్తేసి, కౌలుదారు కాలమ్ వచ్చి, రైతుబంధుపై నీలినీడల కమ్మితే రాష్ట్రంలో భూముల ధరలు పడిపోతాయి. పట్వారీ వ్యవస్థ ఉన్న కాలంలో ఒకరి భూమి ఇంకొకరికి డబ్బులు తీసుకొని చేసేస్రు. దీని వల్ల రైతుల మధ్య గొడవలు జరిగేయి. పంచాయితీల కోసం పెద్దల దగ్గరకు తిరిగేటోళ్లు. పైరవీకారులదే రాజ్యంనడుస్తుండే. ధరణి వచ్చినంక గ్రామాల్లో పంచాయితీలు లేకుండాపోయినయి. ధరణి పోర్టల్‌లో ఒక్కసారి భూమి ఎక్కినంక భద్రంగా ఉన్నట్టే. క్షణాల్లోనే భూములు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నయి. ధరణిని తీసేస్తే మళ్లీ పాత కష్టాలే ముంగటికి వస్తయి. ఇప్పుడు అన్నదాతకు అండగా సీఎం కేసీఆర్ రైతుల కోసం మంచిగా చేసిన్రు. రైతు పక్షపాతిగా ఉన్న సీఎం కేసీఆర్‌కు మద్దతునిచ్చి గెలిపించుకుంటం.

- జిల్లెల్ల పరశురాములు, రైతు (గంభీరావుపేట)

చిచ్చుపెట్టేందుకే కాంగ్రెస్ కుట్రలు

తెలంగాణలో సంతోషంగా ఉన్న రైతుల మధ్య చిచ్చుపెట్టేందుకు కాంగ్రెస్ కుట్రలు జేస్తున్నది. రైతుబంధును భూమి యజమానికి ఇస్తే కౌలు రైతు ఇవ్వమని, కౌలు రైతుకు ఇస్తే భూమి యజమానికి ఇవ్వమని రేవంత్‌రెడ్డి చెప్పిండు. ఆయన రైతుల మధ్య కొట్లాట పెట్టాలని జూస్తున్నడు. ధరణి తీసేసి కౌలుదారులు, అనుభవదారులకు కాలం అంటూ రెవెన్యూ వ్యవస్థను మొదటికి తీసుకొస్తామంటున్నడు. కౌలుదారు కాలమ్ పెట్టిన తర్వాత రైతుబంధు డబ్బులు పట్టాదారుడు భూమిపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో భూమి యజమాని కౌలు రైతులకు భూమి ఇచ్చే పరిస్థితి ఉండదు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే రెండు నాలుకల ధోరణితో మాట్లాడుతుంది. రైతులను ఆగం జేసేందుకు కుట్ర పన్నుతున్నది. ధరణి తీసేస్తే మళ్లీ దళారులు దాపురిస్తరు. భూములు తారుమారు చేస్తరు. ధరణి ఉన్నందుకు మా భూములు సురక్షితంగా ఉన్నాయి. ఎటువంటి పైరవీలకు తావులేకుండా ఇప్పుడు పక్కగా భూములు నమోదు సాగుతుంది. కాంగ్రెస్‌కోళ్లను ప్రజలు నమ్మరు.

- గంగం రాజిరెడ్డి, రైతు (రుద్రంగి)

ధరణి జోలికొస్తే దండయాత్రే

కాంగ్రెస్ నేతలు ధరణి జోలికొస్తే దండయాత్ర చేస్తాం. రైతులు సల్లంగా బతుకుతుంటే ఓర్వలేని కాంగ్రెస్ లేని చిచ్చు పెడుతుంది. ధరణితో ఎన్నో రకాల భూసమస్యలు పరిష్కారమయ్యాయి. భూహక్కులు కల్పిస్తూ పట్టాదారులకు భరోసాగా నిలిచిన ధరణిని తీసేస్తామనడం కాంగ్రెస్‌కోళ్ల అవివేకానికి నిదర్శనం. మా అమ్మ పేరు మీద ఇటీవలే ఎకరం పొలం రిజిస్ట్రేషన్ చేయించినం. ఎటువంటి సమస్యలు లేకుండా ఈజీగా భూమి రిజిస్ట్రేషన్ అయ్యింది. మా అమ్మ కూడా చాలా సంతోషంగా ఉంది. తెలంగాణ రాకముందు పట్వారీ వ్యవస్థ వల్ల ఎంతో ఇబ్బందులుపడ్డాం. అప్పుడు పహాణి కావాలంటే పట్వారీ వద్దకు వెళ్లి పైసలు ఇచ్చే పరిస్థితి ఉండేది. భూమి కొని పట్టా చేసుకున్న తర్వాత రికార్డుల్లోకి ఎక్కించి మ్యూటేషన్ చేయించాలన్నా, పట్టాదార్ పాస్‌బుక్ కావాలన్నా ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉండేది. ధరణితో పైరవీల ఇబ్బందులు తొలిగిపోయాయి. ధరణి ఎత్తేస్తే భూమికి రక్షణ పోతుంది. తిరిగి పట్వారీల అజమాయిషీ వస్తే భూములు మీద ఇపుడున్న ధీమా పోతుంది. కౌలుదారు కాలమ్ భయంతో స్వయంగా వ్యవసాయం చేయలేని వారు భూమిని బీడు పెడతరు తప్ప కౌలుకు ఇచ్చి రిస్క్‌తీసుకోరు. ఫలితంగా సాగు పడిపోతుంది. ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. ధరణి తెచ్చి పక్కాగా రైతులందరికీ రైతుబంధు ఇస్తున్న కేసీఆర్ సార్‌ను మేం మరిచిపోం. కేసీఆర్ సార్‌కే మా మద్దతు.

- దోసల శంకర్, రైతు, దోసలగూడెం (గంభీరావుపేట)

అప్పటి రోజులద్దు.. కాంగ్రెస్ పాలనద్దు

నాకు తిమ్మాపూర్ శివారులో మూడెకరాలున్నది. పంటలకు కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ చాలంటే సరిపోతదా? ఒక్క ఎకరం కూడా సక్కగ పారదు. రైతుల బతుకులు ఆగం చేసేందుకే కాంగ్రెస్ కుట్రలు జేత్తున్నది. ఆపార్టీ అధికారంల ఉన్నప్పుడు కరెంట్ దొంగ రాత్రి ఎప్పుడస్తదో తెల్వక అక్కడే పడి గాపులు కాసేది. కోతల కరెంట్‌తో ట్రైంకు సాగు నీరు అందక నెగ్రెలు పడి పంటలు ఎండిపోయినయ్. మోటర్లు కాలిపోయి రిపేర్లు చేయించుకోడానికి ఇబ్బందులు పడినం. ఆనాడు లో వోల్టేజీ సమస్యతో ఆగమాగమైనమ్. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతులందరం తాలా కొంత వేసుకుని రిపేర్లు చేయించుకున్నమ్. అనాటి రోజులు ఎదురు కావద్దు. కాంగ్రెస్ పాలనవద్దు..

- కాసీల శంకర్, తిమ్మాపూర్ (చందుర్తి)

కరెంటు లేక ఎన్నో తిప్పలుపడ్డం

మాది నర్సింగాపూర్. నాకు నాలుగు ఎకరాలు ఉన్నది. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక ఎన్నో తిప్పలుపడ్డం. నాడు కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడుపోతుందో తెలియకుండే. 2004లో రెండు బోర్లు వేసిన చుక్క నీరు పడలె. పంటలు సరిగ్గా పండక ఐదు లక్షలు అప్పు అయింది. కానీ తెలంగాణ వచ్చినంక 24 గంటల కరెంటు ఇయ్యవట్టి నాలుగు ఎకరాల్లో వరి వేస్తున్న. రెండు పంటలు పుష్కలంగా పండుతన్నయి. పెట్టుబడి ప్రభుత్వమే ఇస్తుండగా, సంతోషంగా బతుకుతున్నం. మళ్లీ కాంగ్రెస్‌కు అధికారమిస్తే చీకటి రోజులే.

- కొమ్మనపల్లి మల్లయ్య నర్సింగాపూర్ (చందుర్తి)

మళ్లీ పైరవీకారుల రాజ్యమస్తది

కాంగ్రెస్ నాయకులు ధరణి రద్దు చేస్తామంటున్రు. ధరణి ఎత్తేస్తే భూమికి రక్షణ పోతుంది. తిరిగి పట్వారీల అజమాయిషీ వస్తే భూముల మీద ఇపుడున్న ధీమా పోతుంది. ఇలా కరెంటు పీకి, భూమికి భద్రత లేకుండా చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, రైతుబంధుకు గుండం పెడితే సాగు వస్తీర్లం కూడా పడిపోతది. దీంతో భూముల ధరలు పతనమవుతయి. కాంగ్రెసోళ్లు భూమాత పోర్టల్ తెస్తే మళ్లీ దళారుల చేతిలోకి వెళ్లినట్టే. తెలంగాణ రాక ముందుకు పైరవీకారుల రాజ్యం ఉండేది. భూ సమస్యలపై కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగే వాళ్లం. దానికి తోడు పైసలిస్తేనే పని అయ్యేది. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ధరణి తీసుకురావడంతో తిప్పలు తప్పాయి. ఎవరికీ నయా పైసా ఇవ్వనవసరం లేదు. భూమి రిజిస్ట్రేషన్ తొందరగా అయితుంది. సామాన్యుడికి సైతం సమాచారం అందుబాటులోకి రావడం, పాసుబుక్ లు నేరుగా ఇంటికి రావడం ధరణితో అందరికీ ప్రభుత్వం అందించిన సాయం.

-గంగారం నితీశ్, రైతు, తిమ్మాపూర్(చందుర్తి)

ధరణి తీస్తే దరిద్రమే..

సీఎం కేసీఆర్ రైతుల మేలుకోరి తెచ్చిన ధరణిని తీసేస్తే ఇగ అంతకన్న దరిద్రం ఇంకేముండది. గతంలో వ్యవసాయ భూముల రికార్డుల కోసం పడ్డ బాధలు అన్నీఇన్నీ కావు. పహాణీలు, పేర్ల మార్పిడి కోసం తహసీల్ కార్యాలయాల సుట్టూ చెప్పులరిగేలా తిరిగేది. వీఆర్వో, ఆర్ఐకి పైసలు ముట్టజేప్పితేనే పనులు అయ్యేటివి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా భూములకు భద్రత కలిగింది. ధరణి పోర్టల్ తీసుకువచ్చి రైతుల బాధలు తీర్చిండ్రు. ఇప్పుడు సర్వహక్కులు మాకే ఉన్నాయి. నా వేలి ముద్ర లేనిదే నా భూమిని ఎవరూ ముట్టుకోరు. రైతులకు రక్షణ కవచంలా ఉపయోగపడుతున్న ధరణిని కాంగ్రెసోళ్లు తీసేస్తామంటున్నట్లు వినిపిస్తుంది. అదే జరిగితే మళ్లీ కథ మొదటికొస్తుంది. పటేల్, పట్వారీ వ్యవస్థ మాకొద్దు. బీఆర్ఎస్‌కే మా మద్దతు.

- మంచికట్ల కిరణ్‌సాయి, సిరిసిల్ల (కలెక్టరేట్)

కరెంటు, నీళ్లు పుల్లున్నయి..

మాది గోస్కులపల్లి. మాకు ఆరు ఎకరాలు ఉన్నది. కేసీఆర్ గవర్నమెంట్ల పుష్కలంగా కరెంటు, నీళ్లు ఇయ్యవట్టి. మొత్తం ఆరెకరాల్ల వరి వేసిన. గ్రౌండ్‌వాటర్ పెరగడంతో పాటు 24గంటల కరెంటుతో మరో ఆరెకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేసిన. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు డబ్బులతో ట్రాక్టర్ కొనుకున్న. నా చేసు దున్నిన తర్వాత మిగతా వాళ్లకు పనికి పోతున్న. గతంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు నీళ్లు, కరెంటు లేక అప్పు డబిలోకి పోయినం. స్వరాష్ట్రంలో మేమ సంతోషంగా బతుకుతున్నం. మళ్లీ కాంగ్రెస్ వస్తే రైతులకు కన్నీళ్లే..

- నేతికుంట అనిల్, గోస్కులపల్లి (చందుర్తి)